# సింగరేణి కార్మికులు అండగా ఉండాలి

- **పార్టీలకతీతంగా బీఆర్ఎస్‌ను గెలిపించాలి**
- **మీ యోగక్షేమాల్లో పాలుపంచుకున్నా..**
- **సీఎం కేసీఆర్ వల్లే అధిక లాభాల వాటా**
- **బీఆర్ఎస్ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి**
- **గనులు, గణపురం మండలంలో ప్రచారం**

గణపురం, నవంబర్ 16 : భూపాలపల్లి ఏరియాలోని సింగరేణి కార్మికులు అండగా ఉండాలని, పార్టీలకతీతంగా బీఆర్ఎస్‌కు ఓటువేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి కోరారు. గురువారం కేటీకే-8, కేటీకే ఓసీ-3 గనుల్లో టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్రావుతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సింగరేణి గని కార్మికులను కలిసి కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. అనంతరం గండ్ర మాట్లాడుతూ సింగరేణి కార్మికుల సంక్షేమం కోసం తాను కృషి చేసిన నేపథ్యంలో ప్రతి ఒక్కరూ బీఆర్ఎస్‌కు సహకరించాలన్నారు. సీఎం కేసీఆర్ కారుణ్య నియామకాలు చేపట్టి ఎంతోమంది కార్మికుల కుమారులకు ఉద్యోగావకాశాలు కల్పించారన్నారు. మూడోసారి కేసీఆర్‌ను ముఖ్యమంత్రిని చేసుకుంటే రానున్న రోజుల్లో సింగరేణి సంస్థ మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. భూపాలపల్లి ప్రాంతంలో పని చేస్తున్న కార్మికుడి ప్రతి కష్టాన్ని తనదిగా భావించి వారి యోగక్షేమాల్లో పాలు పంచుకున్నానన్నారు. సీఎం కేసీఆర్ వల్లే కోల్ ఇండియా కంటే అధికంగా 32 శాతం లాభాల వాటా వచ్చిందని, కార్మికులందరూ కలిసి కట్టుగా బీఆర్ఎస్ ప్రభుత్వానికి మద్దతు తెలిపి తనకు మరోసారి ఎమ్మెల్యేగా అవకాశం కల్పించాలన్నారు. కార్మికులకు 1000 డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు కట్టించామన్నారు. ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కార్మికులను కోరారు. కార్యక్రమంలో టీబీజీకేఎస్ బ్రాంచి కమిటీ ఉపాధ్యక్షుడు బడితల సమ్మయ్య, భూపాలపల్లి ఏఎంసీ చైర్మన్ పా లుసాని లక్ష్మీ నరసింహారావు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మోతె కరుణాకర్‌రెడ్డి, పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, రత్నం సమ్మిరెడ్డి, రఘోత్తంరెడ్డి, జక్కిరెడ్డి, కెచెర్ల రవి, సాంబ య్య, సదానందం, రాజిరెడ్డి, కనకయ్య, రాంచందర్, కుమార్, నర్సింగరావు, గౌరీపతి శర్మ తదితరులు పాల్గొన్నారు.



కేటీకే ఓసీ-3లో ప్రచారం చేస్తున్న గండ్ర వెంకటరమణారెడ్డి

**గణపురం మండలంలో..**

బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మోతె కరుణాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని కొండాపూర్, సీతారాంపురం, అప్పయ్యపల్లి, నగరంపల్లి గ్రామాల్లో గురువారం ఎన్నికల ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్యతో కలిసి గండ్ర వెంకటరమణారెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలు డప్పు చప్పుళ్లు, కోలాటాలు, మంగళహారతులతో గండ్రకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలో కొంతమంది కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ వారిని పార్టీలోకి రావాలంటూ బెదిరింపులకు గురిచేస్తున్నారని, ఇది సిగ్గుచేటన్నారు. గండ్ర సత్యనారాయణరావు మండలానికి పట్టిన చీడపురుగని, అభివృద్ధికి అడ్డుపడుతున్నాడన్నారు. ప్రజలే కుటుంబ సభ్యులుగా సేవలందించిన తనను ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.



పార్టీలో చేరిన వారితో గండ్ర, సారయ్య తదితరులు

**బీఆర్ఎస్‌లో చేరికలు**

మండలంలోని కొండాపూర్‌కు చెందిన కాంగ్రెస్, బీజేపీలకు చెందిన 50 మంది యూత్ నాయకులు బీఆర్ఎస్‌లో చేరగా, గండ్ర వెంకటరమణారెడ్డి, బస్వరాజు సారయ్య గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో భూపాలపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పోలుసాని లక్ష్మీ నరసింహారావు, సర్పంచ్‌లు రామంచ భద్రయ్య, శశిరేఖా రాంచంద్రారెడ్డి, ఎంపీటీసీలు మంద అశోక్‌రెడ్డి, మోటపోతుల శివశంకర్ గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ పూర్ణచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌లో చేరిన వారితో గండ్ర గౌతంరెడ్డి

## అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్‌లోకి..

**రాష్ట్ర యూత్ నాయకుడు గండ్ర గౌతంరెడ్డి**

కృష్ణకాలనీ, నవంబర్ 16 : ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీజేపీ, కాంగ్రెస్ నుంచి కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని రాష్ట్ర యూత్ నాయకుడు గండ్ర గౌతంరెడ్డి అన్నారు. భూపాలపల్లి మున్సిపాలిటీ 15, 28 వార్డుల ఇన్‌చార్జిలు బండారి రవి, బీబీ చారి ఆధ్వర్యంలో 15 మంది బీజేపీ యూత్ నాయకులు గురువారం బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గౌతంరెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ బీఆర్ఎస్‌తోనే పేదలకు న్యాయం జరుగుతుందన్నారు. వచ్చే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటువేసి గండ్ర వెంకటరమణారెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కటకం జనార్దన్, బుర్ర రమేశ్, బేతోజు వజ్రమణి, రేణుకుంట్ల రాజేందర్, అశోక్, నవీన్, తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాల తనిఖీ

శాయంపేట, నవంబర్ 16 : మండలంలోని తహరాపూర్, గోవిందాపూర్, పెద్దకోడెపాక, జోగంపల్లి గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అధికారి అమంచి కృష్ణమూర్తి గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా సౌకర్యాలను పరిశీలించి పంచాయతీ కార్యదర్శులకు సూచనలు చేశారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో తాగునీరు, విద్యుత్ సౌకర్యం కల్పించేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా చర్యలు తీసుకోవాలని కార్యదర్శులకు సూచించారు.



కృష్ణకాలనీ : కారల్ మార్క్స్ కాలనీలో ప్రచారం



భూపాలపల్లి రూరల్ : ప్రచారం చేస్తున్న గండ్ర వైశాలి



టేకుమట్ల : పార్టీలోకి ఆహ్వానిస్తున్న నాయకులు

# ముమ్మరంగా ప్రచారం

- **వాడవాడలా తిరుగుతున్న శ్రేణులు**
- **గండ్రను గెలిపించాలని వినతి**

కృష్ణకాలనీ, నవంబర్ 16 : బీఆర్ఎస్ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి గెలుపు కోసం భూపాలపల్లి మున్సిపాలిటీలోని వార్డుల్లో ఆ పార్టీ నాయకులు ప్రచారం ముమ్మరంగా కొనసాగించారు. గురువారం 12వ వార్డులో మున్సిపల్ వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, 8, 27 వార్డుల్లోని జవహర్ నగర్, హైటెక్ కాలనీల్లో ఫ్లోర్ లీడర్ గండ్ర హరీశ్ రెడ్డి, 8వ వార్డు కౌన్సిలర్ నూనె రాజు, 2వ వార్డు ఫక్కీరుగడ్డ, 3వ వార్డు సీఆర్ నగర్, 7వ వార్డు సీ-2 క్వార్టర్స్, 11వ వార్డు వేశాలపల్లి, 14వ వార్డు జంగేడు, 18వ వార్డు గాంధీనగర్, 21వ వార్డు హనుమాన్‌నగర్, 23, 24, 25 వార్డుల్లోని కారల్ మార్క్స్‌కాలనీ, 26వ వార్డు టీ-2 క్వార్టర్స్, 30వ వార్డు రెడ్డికాలనీలో ఆయా కౌన్సిలర్లు ఆకుదారి మమతా రాయమల్లు, పిల్లలమర్రి శారదా నారాయణ, కొక్కుల స్వరూపారాణి, బానోత్ రజితా జుమ్ములాల్, ధార పూలమ్మ, నాగుల శిరీషా దేవేందర్‌రెడ్డి, జక్కం రవికుమార్, మేకల రజితా మల్లేశ్, శిరుప అనిల్, సజ్జనపు స్వామి, పానుగంటి హారికా శ్రీనివాస్, మాడ కమలా లక్ష్మారెడ్డి, 4వ వార్డు కారల్ మార్క్స్ కాలనీలో కో ఆప్షన్ మెంబర్లు ఎండీ ఇర్ఫాన్, కమల, 13వ వార్డు కాశీంపల్లిలో పీఏసీఎస్ చైర్మన్ మేకల సంపత్ కుమార్ యాదవ్, ఆ వార్డు కౌన్సిలర్ మంగళపెల్లి తిరుపతి, 15వ వార్డు కాకతీయకాలనీలో ఇన్‌చార్జి పెద్దిరెడ్డి దేవేంద్ర జనార్దన్‌రెడ్డి, 19వ వార్డులో ఇన్‌చార్జి గుమ్మడి భాగ్యలక్ష్మి, 20వ వార్డు శాంతినగర్‌లో యూత్ అధ్యక్షుడు బుర్ర రాజుగౌడ్, వార్డు అధ్యక్షుడు రడపాక రమేశ్ ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలతో పాటు మ్యానిఫెస్టోను వివరించి గండ్రకు ఓటువేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రచారంలో భార త జాగృతి జిల్లా అధ్యక్షుడు మాడ హరీశ్‌రెడ్డి, దొంగల ఐలయ్య, బీబీచారి, రాజిరెడ్డి, కవ్వంపెల్లి శేఖర్, లక్కాకుల దే వేందర్, పిల్లి క్రాంతి కుమార్, గండి శ్రీనివాస్, మోకిడి అ శోక్, మల్లారెడ్డి, పెసరు నాగరాజు, కుమార్, రాజేందర్, శ్రీకాంత్, మహేందర్, రాకేశ్ తదితరులు పాల్గొన్నారు.

**సుభాష్‌కాలనీలో..**

భూపాలపల్లి రూరల్ : బీఆర్ఎస్ భూపాలపల్లి అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని గండ్ర వైశాలి కోరారు. 16, 17, 29వ వార్డుల్లో గురువారం పట్టణ అధ్యక్షుడు కటకం జనార్దన్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించగా, గండ్ర వైశాలి హాజరై ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలతో పాటు మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ ముంజంపెల్లి మురళీధర్, బైరెడ్డి లక్ష్మారెడ్డి, అల్లూరి కుమార్, లట్ట రాజబాబు, పందిళ్ల మొగిలి, సంగెం రాజయ్య, శ్రీనివాస్‌రెడ్డి, దాసరి బ్రహ్మారెడ్డి, కట్ట నరసింహాచారి, చుక్క బాలరాజు గౌడ్, భాస్కర్, సుధాకర్, భూమయ్య, రమేశ్, సాయి, అదిత్య, రాధ, స్వప్న, అనిత, కవిత, విజయలక్ష్మి, సరిత, రాధ, భూక్యా శ్రీరామ్ పాల్గొన్నారు.

**టేకుమట్లలో..**

టేకుమట్ల : మండలంలోని వెలిశాల గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు ఇంటింటికీ తిరిగి కారు గుర్తుకు ఓటు వేసి గండ్రను గెలిపించాలని గురువారం ప్రచారం చేశారు. అనంతరం వెలిశాలకు చెందిన రేవెల్లి రాజేందర్, దుగ్యాల సంపత్, శ్రీకాంత్, నేరెళ్ల రాజేందర్, తూ ర్పాటి అంజి, ఐలయ్య, సమ్మయ్య, హరికృష్ణ, శేర్ల లింగస్వామి బీఆర్ఎస్‌లో చేరగా వారికి గండ్ర భూపాల్‌రెడ్డి, ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, జడ్పీటీసీ పులి తిరుపతిరెడ్డి, మండలాధ్యక్షుడు సట్ల రవి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో పోలాల సరోత్తంరెడ్డి, గంధం వజ్రాసారయ్య, ఆది సునీతారఘు, అడగాని రామారావు, సంగి రవి, ఆకునూరి తిరుపతి, పల్లెర్ల తిరుపతి, ఊటిపల్లి శ్రీను, గాదర్ల ప్రభాకర్, అందె కుమార్, బోయిని తిరుపతి, అక్రమ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

**మొగుళ్లపల్లిలో..**

మొగుళ్లపల్లి : బీఆర్ఎస్‌తోనే తెలంగాణ ప్రాంతం, ప్రజలు అభివృద్ధి చెందుతున్నారని మండలాధ్యక్షుడు బల్గూరి తిరుపతి రావు అన్నారు. గురువారం మండలంలోని రంగాపురంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటువేసి గండ్రను భారీ మెజార్టీతో గెలిపించాలని గండ్ర వైశాలిరెడ్డి, గండ్ర ప్రియాంకరెడ్డి అభ్యర్థించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ జోరుక సదయ్య, సంపెల్లి నర్సింగరావు, పోల్నేని రాజేశ్వర్‌రావు, యార సుజాత, సంజీవరెడ్డి, శ్రీధర్, రాజు, అరవింద్, మాధవి, నరేశ్, రాజేశ్వర్‌రావు, ప్రభాకర్, రాజయ్య, లక్ష్మణ్‌రావు, సుమన్, జాషువా, దానయ్య, అశోక్, రాజేందర్, స్వామి, రమేశ్, యాదగిరి, సదయ్య తదితరులు పాల్గొన్నారు.



మొగుళ్లపల్లి : రంగాపురం గ్రామంలో నాయకుల ప్రచారం

**శాయంపేటలో..**

శాయంపేట : భూపాలపల్లి నియోజకవర్గంలో ఎదురులేని నాయకుడు ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అని పత్తిపాక సర్పంచ్ చిట్టిరెడ్డి రాజిరెడ్డి అన్నారు. గ్రామంలో గురువారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మ్యానిఫెస్టోని వివరిస్తూ కారు గుర్తుకు ఓటేసి గండ్రను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో గంటా శ్యాంసుందర్ రెడ్డి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.